# అబ్బా... అబ్బా... ఖర్మం!

## 1

"అమ్మా, వెళ్తానే వర్షం అయితే అయింది గానీ" అన్నాడు సీతారామయ్య కిటికీలోనుంచి ఆకాశంవైపుకి తొంగిచూస్తూ, వర్షం తగ్గే సూచనలేమైనా వున్నయేమోనని

"పోనీ వర్షం తగ్గాకే పోదువుగానిలే ఇవ్వాళ కాకపోతే రేపు తొందరేమిటి" అన్నది సీతమ్మ నవ్వుతూ, పెళ్లాన్ని చూడటానికి తొందర పడుతున్న ఆదుర్దా చూచి

"వెధవ ముసురు ఎప్పుడు తగ్గుతుందో? సరిగ్గా సమయానికే పట్టాలీ" అని ప్రకృతి

కకపోతే యెలా మరి? ఏమైనా సరే, ...గా వెధవవర్షానికి జడిసి కూర్చుంటే— సెలవు నాలుగురోజులు గడచిపోయినవంటే తిరిగి వెళ్ళడానికి కాదు యిప్పుడు వెళ్లాలిసిందే ఒక్కరోజు యిక్కడ వున్నంత మాత్రాన చేసేదేమీ లేదు నాలుగైదు రోజులు అమ్మదగ్గర వున్నాడుగా ఇక యిక్కడ వృధాగా కాలం వ్యర్థపుచ్చడం కంటే అక్కడికివెళ్తే సుఖంగా గడపవచ్చు ఏమైనా సరే వెళ్లాలిసిందే అని సంకల్పించుకొన్నాడు

నిజానికి సీతారామయ్య అత్తగారింటికి వెళ్లి చాలాకాలమే అయింది కళాశాలలో

## శ్రీ మానూరు రామకృష్ణారావు

దేవతను తిట్టుకుంటూ సీతారామయ్య "యీజీచైర్లో" చతికిలపడి కళ్ళజోడు సవరించుకొని ఒక పత్రిక చేతిలో పుచ్చుకొని చదవటం మొదలుపెట్టాడు కాని ప్రియాదర్శనేచ్ఛయే బలవంతముకాగా పత్రికనలా పారేసి భావి సుఖమయకల్పనలు కల్పించుకుంటూ కళ్లుమూసుకొని పడుకున్నాడు పాపం వాళ్ళ వూళ్ళో యీపాటికి సరస్వతి మొగుడు సాయంకాలానికి వస్తాడని ఆత్రంతో ఎదురుచూస్తూ వుంటుంది కొత్త అల్లుడువస్తాడు కూతుర్ని అత్తవారింటికి పంపించినతర్వాత తిరిగి దిగబెట్టిపోవటానికి ఏడాదిక్రిందట కాబోలు ఒకసారి వచ్చాడు మళ్ళీ రావటానికి సందర్భము దొరకలేదు ఇన్ని నెలలకుగాను యిప్పుడు వస్తున్నాడు—అని అత్తమామలు ఆనందంతో నిరీక్షిస్తుంటారు ఇప్పుడు

విద్యాభ్యాసం చేస్తూండబట్టి మాటిమాటికి ఎక్కడికీ—స్వగ్రామానికి కూడా—కదలడానికి వుండదు పోనీ దసరా సెలవులలో వద్దామంటే-రావచ్చును అభ్యంతర పెట్టేదెవరు? కాని సందర్భాలు సమకూడలేదు రావడమ్ము కాలేదు

లేచి పెట్టెతీసి, అందులో బట్టలు సర్దుకొని, తనకొరకు కొన్ని ఆంగ్ల గ్రంధాలు, భార్యకోసం కొన్ని ఆంధ్ర నవలలూపడేసి వంటింట్లోకి వెళ్లాడు సీతమ్మ వంట సిద్ధం చేసి గోవిందనామాలు పాడుకుంటూ కూర్చొనివుంది

"అమ్మా వడ్డించవే టైమైంది" అన్నాడు సీతారామయ్య

"అప్పుడే అయిందిట్రా యింకా రెండు గంటలకేమో ననుకుంటున్నాను" అని లేచి విస్తరివేసి వడ్డించింది కొడుకు భోంచేస్తున్నంతసేపూ తల్లి కోడలికి చెప్పాలిసిందంతా ఏమేమో చెప్తూనేవుంది భోజనానంతరం కాస్సేపు-ఒక పావుగంట—విశ్రమించి, లేచి గొడుగు వేసుకొని బయటకు వెళ్లి ఒక యెద్దుబండి కుదుర్చుకొనివచ్చి పెట్టె అందులో పెట్టించేడు బండి ఎక్కుతూ "అమ్మా వెళ్లివస్తానే" అన్నాడు

"జాగ్రత్త సుమా, వర్షం మరి నేను చెప్పవలసిందేమీ లేదు వెళ్ళగానే వుత్తరం రాయి అందరినీ అడిగినానని చెప్పు" అని అంటూండేటప్పటికే బండి కదిలిపోయింది

## 2

ఆకాశమంతా నీలమేఘావృతమై వుంది. రాత్రి అంతా జోరున వర్షంసాగి ఎక్కడచూసినా జలమయం అయిపోయింది ఎటుచూచినా తటాకాలు, అందులో ప్రతిఫలించే మేఘాలు, చెట్లు చేమలూ ఒక విధమైన గంభీరభావాన్ని దాల్చి రామణీయకంగా కనబడుతున్నై పన్నెండుగంటలైనా సూర్యదర్శనమే లేదు ఏ ఏడు గంటలో అనిపించేట్లున్నది ఉండి ఉండి గాలి వీచినప్పుడల్లా చెట్లమీదనుండి నీరు తుంపరలుగా తపతపమని భూపతనమొందుతున్నది నీటిగట్టునవున్న చెట్లమీదనుండి నీటిలోనికి తుంపరలు పడ్డప్పుడల్లా ప్రశాంతంగావున్న నీరు చెదరి వింతగా ధ్వని కలుగజేస్తూ చిన్నచిన్న వలయాలుగా బయలుదేరి నీటిలో ప్రతిబింబించిన ప్రకృతి దృశ్యాలనన్నిటినీ చెదరగొట్టుతున్నవి తిరిగి మళ్ళా ప్రకృతి ప్రతిబింబాలు నీటిలో కూడుతూనే వున్నై వర్షము పడివుండటంవల్ల చెట్లు మరీ పచ్చగా మెరుస్తున్నయి స్టేషనుకు కొద్దిదూరములో వున్న కొండలమీది రాళ్ళు నల్లగా ప్రకాశిస్తున్నయి వాటి శిఖరాగ్రాలమీదనుండి ధారగా సన్నని జలప్రవాహాలు కొండ శిలవల్లాగా క్రిందకు దిగుతున్నయి స్టేషను చుట్టుపట్ల జనసంచారం అట్టేలేదు ఒకరో యిద్దరో మాత్రం గొడుగులు పట్టుకొనినడుస్తున్నారు

రైలుస్టేషన్లో ఎక్కడచూచినా కాళ్ళకు తగిలిన బురదా నీళ్ళూ ప్రయాణికులు అక్కడక్కడ కూర్చొని మాట్లాడుకుంటున్నారు మన దేశంలో అసహ్యత అనేది తక్కువ ఎటువంటి పరిస్థితులలోనైనా మన దేశీయుడు కాలం గడిపివేయగలడు

పర్గాల్. పెద్దలకైనా, పిల్లలకైనా నులిపురుగు కడుపున చేరిన కడుపునొప్పి అరుచి నోట దుర్వాసన, విస్తత్తువలు కలుగును ఈ క్రిమినిపోగొట్టి పర్గాల్ గ్యారంటీగాసుఖమిచ్చును సీసా 1-కి 1-0-0 వి పి ఖర్చు వేరు

కౌండిన్యడిపో, కృష్ణాపురం – అక్బరబాద్ మద్రాసు 24

రైలు రావడానికి యింకా అరగంట వేళ వున్నది

ఉచ్చస్వరంతో ఒక రెడ్డి మాట్లాడుతున్నాడు అప్పుడప్పుడు నోట్లో చుట్టతీసి పొగవిడుస్తూ "కే త్తిరి మా ఖల్లోడు బస్తీ కెల్లొచ్చాడు సచ్చిపోయాడంట వాగు దాటలేక సందకాడ నీరొత్తున్నదంట ఎర్రగా సుల్లు తిరుగుతా! కల్లు తిరిగిపోనాయంట పడవోళ్ళనడిగితే పడవకట్టమన్నారంట ఒతిమిలాగ ఎట్టాగో ఒకట్టా పడవ మీదనే దాటేతలికీ మా బెమ్మాండమైందంట! వడ్డుకు వచ్చేతలికీ పానాలు పగమైనయి"

"రాత్తిరి మరి ఎంత నీరొచ్చిందో మరీ" అన్నాడు అప్పుడేవచ్చి కూర్చున్న ఒక కాపు చలికి గజగజా వణుకుతూ కొంచెం తడిసినకంబళి ఒకటి గట్టిగా కప్పుకుంటూ

ఇంతలో వర్షం మళ్లీ దబదబాపడటం మొదలుపెట్టింది రేకులషెడ్డుమీద పడే నీటి రొద ఒకరు మాట్లాడే మాట ఒకళ్ళకు వినబడకుండా చేస్తోంది స్టేషనులోనుండి కొండలూ, చెట్లు, రైల్వే ఉద్యోగస్థుల యిండ్లు ఒకటివెంట ఒకటి కనబడకుండాపోయి చివరకు వర్షపునీరు ఒక్కటిమాత్రమే కనబడుతున్నది

ఇంతలో బండి ఒకటివచ్చి నిలిచింది స్టేషనుదగ్గర అందులోనుండి సీతారామయ్య దిగి అలాగే తడుస్తూ లోపలికి వచ్చాడు బండివాడు పెట్టె అతనివద్దపెట్టి బండి బాడుగ పుచ్చుకొని గానహోరుకి తాళం సరిపోయేట్లు ఒక పదం పాడుకుంటూ వెళ్లిపోయాడు 'ట్రెయిను యింకా ఎంతసేపటికి వస్తుందో' అనుకుంటూ సీతారామయ్య ఒక బల్లమీద చతికిలబడ్డాడు వర్షం కొద్దికొద్దిగా తగ్గడం మొదలుపెట్టింది అప్పుడే ఒక మహమ్మదీయుడూ, అతనితో అతని కొడుకు 15, 16 ఏండ్లవాడూ ఒక పెట్టె పట్టుకొని లోపలికివచ్చి సీతారామయ్య పక్కనే ఆశీనులయ్యారు పెద్ద ముసల్మాను బోడితలమీది నీటిని చేతివేళ్ళతో తుడుచుకొని, గడ్డం తడుపుకొని సీతారామయ్యతో సంభాషణ కుపక్రమించాడు చూడబోతే విద్యావంతుడిలాగానే వున్నాడు ప్రపంచ వ్యవహారాలనుగురించి వీటినిగురించీ, వాటినిగురించీ ఏవేవో మాట్లాడుతున్నాడు

"కర్మం అదంతా మన కర్మ దానికి మనమేంజేస్తాం లేవయ్యా" అని ఒక రెడ్డిబిడ్డ ఏదో విషయం పక్కవాళ్ళతో మాట్లాడుతూ సీతారామయ్య, సాహెబుల చెవుల్లో ప్రతిధ్వనించేట్లు అరిచాడు

"అవునవును నిజానికి మనమేంజేస్తాంలే! ఎనక జనమలో చేసింది అనుగబయించాలిసిందే" అని కాపురెడ్డి వాదాన్ని బలపరిచాడు

"ఖర్మం ఏమ్టీ హాండీ? ఖర్మం గిర్మం అహంతా మాకీ జాంతానై హాది అహాంతా చాతా కానీవాళ్ళమాటా చాతా హైతే మేము గొప్పా చాతా కాకపోతే ఖర్మం అంటారు మీరు" అన్నాడు సాహెబు సీతారామయ్యవైపు వంగిచూస్తూ అతని అభిప్రాయం ఏమిటో అని

"అలా అనకండి సాహెబుగారూ ఏ వేళకు ఎటొచ్చి ఏ దెలా అవుతుందో ఎవరు చెప్పగలరు? ఈ వేళ వున్నవాళ్ళు రేపుంటారని నమ్మకం ఎలా? భగవంతుడనేవాడొకడు వున్నాడనీ, కర్మ అనేదికూడ వుంటుందనీ నమ్మేవాళ్లుకూడా చాలామంది వున్నారు కర్మను మీరు నమ్మినా నమ్మకపోయినా మానవాతీత విషయాల్లో మాత్రం అందరూ విధివిలాసానికి లొంగిపోయి నిస్సహాయంగా వుండాల్సిందే" అన్నాడు సీతారామయ్య

సాహెబు హేళనాసూచకంగా నవ్వి "కోపంవద్దూ సాబ్—మీకీ ఒక్టీ అడుగుతాను మేము ఖర్మా నమ్మం మీరూ నమ్తారు ఐతే మీకీ మేం సావగొట్తే అది మీ ఖర్మంయేగా?" అని విరగబడి నవ్వడం సాగించాడు

"అవును అది నా కర్మమే తిరిగి నేను మిమ్మల్ని చావగొట్టినా అదీ మీ కర్మమే పెడవాదాలకేమిలేండి" అన్నాడు సీతారామయ్య కించిత్కోపంతో

సాహెబు మంచివాడే విద్యావంతుడవడంవల్ల సీతారామయ్య మనస్సు నొప్పించాలనే అభిప్రాయం లేదు అతనికి కాని కేవలం వినోదానికే అన్నాడీమాట సీతారామయ్యమాటకు నవ్వి "మరీ . " అని ఏదో అనబోతున్నాడు ఇంతలో స్టేషన్లో కొద్దిగా కలవరం ప్రారంభమయింది రైలు వస్తున్నదంటే వస్తున్నదన్నారు పెట్టెలు సామానులు సర్దుకొని అందరూ ప్లాట్‌ఫారంమీదకు పరిగెత్తారు అప్పటికి వర్షం ఆగిపోయింది బండి ఆగీ ఆగడంతోటే జనం దిగేవాళ్ళను దిగనివ్వకుండా తొందరచేసి పెట్టెల్లోకి దూరుతున్నారు ముసల్మానూ, సీతారామయ్యా, కుర్రవాడుమాత్రం కొంచెం సందడి తగ్గేదాకా ఆగి ఒక చిన్న సౌకర్యమైన కంపార్టుమెంటులో ఎక్కారు మరి రెండు నిమిషాల్లో రైలు బయలుదేరింది

పచ్చటి పొలాల్లో తెల్లగా నీరు నిలచివున్నది కొంగలు గుంపులు గుంపులుగా పొలాల్లో అక్కడక్కడ విశ్రమించివున్నయి రైలు హోరు వినిఐనా లేచిపోకుండా అంబరవీధిని కాలమేఘ సమూహాలు పందాలు వేసుకొని పరుగెత్తున్నయి. వాయుదేవుడు తన ప్రచండప్రభను వీడి సౌమ్యత్వాన్ని దాల్చాడు

"ఇందాక ఏదో చెప్పబోయారు సాయెబుగారూ ఏమిటీ?" అని అడిగాడు సీతారామయ్య తీరిగ్గా కూచొని

"ఆఁ—ఏమీలేదు మరి మేం ఖర్మాగిర్మా చెప్పం మరీ మేం బతకడంలేదూ?" అన్నాడు సాయెబు వనకటి హాస్యధోరణిఆపి




"బతక్కేం! బతుకుతారు కాని విద్యావిహీనుడు భూమి గుండ్రంగా వున్నదని నమ్మనంతమాత్రాన బతకటం లేదా? పాశ్చాత్యులు మన శాస్త్రాలనంతా నమ్ముతున్నారా? ఇప్పుడిప్పుడు పరిశోధనలు చేసికాదా కొద్దికొద్దిగా నమ్ముతున్నారు! అయితే యింతకాలం వాళ్లు బతకలేదా? యిక ముందు బతకరా? ఎవరి నమ్మకాలూ, విశ్వాసాలూ వాళ్ళవి నమ్మినా నమ్మక పోయినా నా అభిప్రాయం మటుకు—మీరు విధివిలాసం అనండి కర్మ అనండి—ఇంకా ఏమైనా అనండి—ఆ మానవాతీతమైన శక్తినిమాత్రం మనం జయించలేము" అని దృఢంగా చెప్పాడు సీతారామయ్య

సాహెబుకు యీ ధోరణి నచ్చలేదేమో, కొద్ది అయిష్టతతో "పోనీవండీ—మీతో మాట్లాడలేను—కర్మం గిర్మం నాకే నచ్చదు—పాడు వానా చూచారూ? నా తాలూక్ పైర్ పంటల్ ఖరాబ్ కావడానికి" అన్నాడు

"అవును వర్షం చాలా జాస్తిగానే కురుస్తున్నది నిన్నటినుండీని" అన్నాడు కిటికీ వైపు తొంగిచూస్తూ సీతారామయ్య

సాహెబు మెల్లి మెల్లిగా కళ్లుమూసుకొని కొద్దిసేపు కునికిపాట్లుపడి చివరకు బల్లమీద పడుకొని నిద్రపోయాడు చిన్న సాహెబు అంతవరకూ కిటికీదగ్గర కూర్చుండి బయటి దృశ్యాలు చూస్తున్నవాడు—లేచి సీతారామయ్యను కిటికీవద్ద కూర్చొమని తను సీతారామయ్య స్థలంలో పడుకుంటానని ప్రార్థించి అక్కడే పడుకొని నిద్రపోయాడు

## 3

రైలు పొగలువిడుస్తూ మహావేగంగా తన గమ్యస్థానాన్ని చేరుకోడానికి త్వరపడుతూ పరుగెత్తుతోంది ఊరుదాటి సుమారు ఐదు మైళ్లు వచ్చింది పక్క స్టేషను యింకా ఆరుమైళ్ళున్నది అరమైలులో వాగు తగులుతుంది అడవి ప్రదేశం ఊళ్లు తక్కువ—స్టేషన్లమధ్య దూరం ఎక్కువా ఎంతమనోహరంగా వున్నది ప్రకృతి వర్షంపడ్డ తర్వాత మరీను కొన్నికొన్నిచోట్ల నీరు పట్టాలదాకావచ్చి నిలచివున్నది సీతారామయ్యకు యీనాడు ప్రకృతి ఎన్నడూ కనబడనంత అందంగా కనబడ్డది రైలుబండి దాదాపు వాగుదాకా వచ్చేసింది అక్కడే ఒక మలుపుతిరగాలి తిరగంగానే వాగుమీది బ్రిడ్జిమీదుగా రైలు పోవలసివుంటుంది డ్రైవరు వడి కొద్దిగాతగ్గించి జాగ్రత్తగా నడుపుతున్నాడు బండిని

రైలు మలుపుతిరిగింది ఎదురుగా బ్రిడ్జి కనబడుతున్నది కాని అదేమిటి?, బ్రిడ్జి సగంవరకు సరిగానే వున్నది మిగిలినదంతా ప్రచండ ప్రవాహంలోబడి సాగరాభిముఖంగా పోయింది ఎప్పుడో? నదీప్రవాహం ఉరకలు వేసుకుంటూ మహాభయంకరంగా ప్రవహిస్తోంది రాత్రిపడ్డ వర్షం సామాన్యం గాదు!!!

డ్రైవరు కండ్లు తిరిగిపోయినవి తక్షణం బ్రేకు వేశాడు గూబలు పగిలేటట్లు కూయించాడు యింజను చేత కాని యేం లాభం? రైలు అప్పటికప్పుడే బ్రిడ్జి సగానికి వచ్చేసింది మరుక్షణానికి పట్టాలు వరిగిపోయి అధోగామియై పోవడానికి మొదలుపెట్టింది మొదట యింజను దిగి వెళ్లిపోయింది మొదట జలదేవతకు ఆహుతి అయింది డ్రైవరూ ఫైర్ మన్నూ!

* * *

కూత వినేటప్పటికి దెబ్బతిన్నట్లు లేచి కూర్చున్నాడు పెద్ద సాహెబు మొదట కనబడ్డది అఖండ జలప్రవాహము విరిగిపోయిన బ్రిడ్జీ అరక్షణంలో సాహెబు గ్రహించేసాడు స్థితినంతా ఒక్క పెట్టున కిటికీలోనుండి దూకేశాడు వెళ్ళివెళ్ళడం బ్రిడ్జీ కమ్ములకువెళ్లి తగిలాడు కాని రైలు బ్రేకు వేయబడివున్నందున వడితగ్గి నీటిలోనికి పోతూవుండడమువల్ల అట్టే దెబ్బ తగలలేదు మహా ప్రయాసతో తిరుగ తన పెట్టెదగ్గరకు దుమికి కిటికీలోనుండి కనపడుతున్న చెయ్యిపట్టకొని ఒక్క పెట్టున బలమంతా వినియోగించి లాగివేశాడు అతని పిల్లవాడు అతను నిద్రపోయేదాకా అక్కడ కూర్చొనివున్నాడు పుత్రప్రేమ యెంతైనా చేయిస్తుంది కాకపోతే అఖండ జలవాహినిలోనికి దిగిపోతున్న ఆ రైలుపెట్టెలోనున్న యితర ప్రాణిని, తన ప్రాణాల్నికూడా లక్ష్యంచేయక రక్షించడానికి ఎందరు పూనుకుంటారు?

లాగి లాగడంలో పెట్టెలోనుండి వూడిపడ్డాడు మనిషి తుపాకీలోనుండి తూటా వూడిపడ్డట్లు ఆ వూతకు యిద్దరూ వెళ్ళి మళ్లీ వంతెనకు తగిలారు రెండుసార్లు దెబ్బతిన్న సాహెబుకు తల తిరిగిపోయింది తెప్పరిల్లిన తర్వాత రెండో వ్యక్తిని గట్టిగా కౌగలించుకొని ఆనందబాష్పాలు విడిచాడు కృతార్థుడైనట్లు కండ్లుమూసుకునే

రెండో వ్యక్తి, కమ్ములమీద పడడం నుండి తగిలినదెబ్బన వేదనతో నిలుగుకుంటూ "అబ్బా' అని మూలిగాడు సాహెబుకు యీ స్వరం వింతగా ప్రతిధ్వనించింది కన్నుల్లో ఆశ్చర్యంతో చూశాడు ఆ వ్యక్తిని పై ప్రాణాలుపైన లేచిపోయినట్లయినయి ప్రాణాధికుణ్ణిగా ప్రేమించి పోషించిన ప్రియతనూజుని కాదు తాను ప్రాణాన్నికూడ లక్ష్యంచేయక రక్షించింది తనతోటి ప్రయాణీకుడైన సీతారామయ్యని!!! తన ఏకైక పుత్రుణ్ణి, అల్లారుముద్దుగా పెరిగిన పసికూనని నదీగర్భానికి సమర్పించాడు తాను సమర్పించినదేమిటి? సందర్భం అలా సమకూడింది!

సాహెబుకు కంటివెంట ఒక్క అశ్రుబిందువుకూడ వెలువడలేదు కంఠముమాత్రం రుద్ధమైంది ఒక్కమాటా మాట్లాడలేదు అతని అర్ధనిమీలిత లోచనాలు గగనము వైపుకు దృష్టిని సారించి అట్లే నిలిపినయి ఆ తర్వాత అతను చేతులుజోడించి అట్లే నిలచిపోయాడు కొంతసేపైన తర్వాత అతని కంఠంలోనుండి అస్పష్టంగా అసంపూర్ణ వాక్యాలు కొన్ని వెలువడ్డాయి

"అల్లా అల్లా ఖర్మం ఖర్మం"★


# గానకళాబోధిని

వెలువడినది అపూర్వ సంగీతగ్రంథము వెలువడినది.

By Mr & Mrs N C Parthasarathy

సంగీతము ప్రారంభమునుండి రాగాలాపనలు కల్పనస్వరముల వరకు నేర్చుకొనవారికిని లోయర్ హైయ్యర్ గ్రేడ్ పరీక్షలకు పోవు విద్యార్థులకు శాస్త్రము ప్రాక్టికల్ గ్రాఫులతోను పటకములతోను విపులముగా వ్రాయబడినది 8½ × 5½ (డెమ్మి 1/8) సైజులో 750 పేజీలు గల పుస్తకము గ్లేజు కాగితముపై ముద్రింపబడిన పూర్తి క్యాలికో బైండు పుస్తకము వెల రు 10/-లు పోస్టేజి ప్రత్యేకము అడ్వాన్సుతోపాటు ఆర్డరు పంపేది

బాలసరస్వతీ బుక్ డిపో, పి బి నెం 3, కర్నూలు.

మరియు

వెంకటరాం అండ్ కో, పబ్లిషర్సు అండ్ బుక్ సెలర్సు,

అన్ని బ్రాంచీలలోను, హైదరాబాదు అన్నిస్టాళ్ళలోను దొరకును